క్లుప్తంగా

సన్మానం



బచ్చన్నపేట : మండల కేంద్రానికి చెందిన చిమ్ముల రాజశేఖర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడంతో బుధవారం తోటి మిత్రులు శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. రాజశేఖర్‌రెడ్డి గ్రూప్–1లో 467 మార్కులు, గ్రూప్–2లో రాష్ట్ర స్థాయి 8వ ర్యాంక్ సాధించారు. పట్టుదల ఉంటే సాధించ లేనిది ఏది లేదని, రాజశేఖర్‌రెడ్డి పలువురికి ఆదర్శమని అన్నారు. పైస రాజశేఖర్, షబ్బీర్ అహ్మద్, సద్దాం హుస్సేన్ ఉన్నారు.

వీఆర్‌ఏల ముందస్తు అరెస్ట్

జనగామ రూరల్ : తమ సమస్యలు పరిష్కా రించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయ కులు బుధవారం చలో హైదరాబాద్‌కు పిలుపు నిచ్చారు. చలో హైదరాబాద్ వెళ్తున్న వీఆర్ ఏలను బుధవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. న్యాయమైన సమస్యలు పరిష్కారించాల్సింది పోయి అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని జిల్లా కార్యదర్శి మామిడాల కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల కొరకు ప్రభుత్వంతో చర్చించి వారికి ఉద్యోగం ఇవ్వాలని లేదంటే వారి కుటుంబాలు రోడ్డులో పడతాయని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఎద్దు రామకృ ష్ణ, శ్రీనివాస్, రాకేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



బచ్చన్నపేట : ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. బుధవారం మండలంలోని చిన్నరామన్‌చర్లలో గ్రామ సమ స్యలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. ఇం దిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, పింఛన్లు రావడం లేదని మురుగు కాల్వల నిర్మాణం లేదని, వీధి లైట్లు వెలుగడం లేదని పలు సమ స్యలు మా దృష్టికి వచ్చినాయన్నారు. కార్యక్ర మంలో నాయకులు రాజు, నర్సింహులు, సుధాకర్, నాగరాజు, నర్సింహస్వామి పలువురు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయడంలో విఫలం:
సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సాయన్న

రఘునాథపల్లి : రుణమాఫీ చేయడంలో కాంగ్రె స్ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ఆరోపిం చారు. మండలంలోని కోడూరులో బుధవారం దామెర అబ్బయ్య అధ్యక్షతన సీపీఐ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడారు. గ్రామంలో కనీస సౌకర్యాల కల్ప నపై అధికారులు దృష్టిసారించాలని కోరారు. అనంతరం గ్రామ కమిటీని ప్రకటించారు. గ్రామ కార్యదర్శిగా దామెర రాంచందర్, సహాయ కార్యదర్శి జూకంటి రాంచందర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కావటి యాద గిరి, సోమయ్య, రామచందర్, కరుణాకర్, రమేష్, యాదగిరి, అంజయ్య, లచ్చమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

పరామర్శ

పాలకుర్తి : మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ముస్కు రాజు అ నారోగ్యంతో మృతిచెందాడు. కాగా బుధ వారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కు టుంబ సభ్యులను పరామర్శిం చారు. అనంతరం రాజు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంతలు

అదుపు తప్పితే.. అంతే
- హెడ్ పోస్టాఫీసు వద్ద ప్రమాదకర మలుపు
- పట్టించుకోని అధికారులు



హెడ్ పోస్టాఫీసు జంక్షన్‌లో ప్రమాదకర గుంతలు

జనగామ : ఆరునెలల క్రితం వేసిన ప్యాచ్‌వర్క్ ధ్వంసమైంది. దీంతో జనగామ–నర్మెట–హుస్నా బాద్ ప్రధాన రహదారి, వ్యవసాయ మార్కెట్, మండలంలోని అనేక గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంత లమయంగా మారడంతో ప్రయాణికులు నరకాన్ని చూస్తున్నారు. నిత్యం వందలాది ద్విచక్ర వాహ నాలు, ఆర్టీసీ బస్సులు, ధాన్యం,బియ్యం లోడ్‌తో వెళ్లే భారీ లారీలతో ఈ రోడ్డు ఎప్పుడూ రద్దీగా ఉం టుంది. కరీంనగర్‌కు వెళ్లే భారీ వాహనాలు సైతం ఈ రోడ్డు గుండానే వెళ్తాయి. మున్సిపల్ కార్యాల యానికి కూతవేటు దూరంలో.. పట్టణంలోని హెడ్ పోస్టాఫీసు జంక్షన్‌లో వాహనదారుల ప్రాణాలు హరించే విధంగా ప్రమాదకరంగా మారినా రోడ్డును అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రధాన మలుపు వద్ద సుమారు రెండు మీటర్ల వెడల్పు, మూడు ఫీట్ల వరకు గుంతలమ యంగా మారడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కార్లు గుంతలో ఎగురుతూ అదుపు తప్పి పోతుంటే, ద్విచక్ర వాహనదారులు సర్కస్ ఫీట్లను తలపించే విధంగా ఎగిరి పల్టీలు కొడుతున్నారు. రాత్రి వేళ కొత్త వ్యక్తులు ఈ మార్గం గుండా వెళ్తే గుంతలను గమనించకుండా ఇబ్బంది లకు గురవతున్నారు. ఆరు నెలల క్రితం రూ.లక్షల ప్రజాధనం ఖర్చు చేసి గుంతలు పూడ్చి వేయగా, అది కాస్తా మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలి పోయిం ది. నాసిరకం పనులకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన జనగామ పురపాలిక పనితీరుకు ఈ రోడ్డుపై ఏర్ప డిన గుంతలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. కమిషనర్ ఇప్పటికైనా స్పందించి ప్రమాదకరంగా ఉన్న గుంత లను పూడ్చి వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా గుంతలతో మట్టిపైకి లేస్తూ.. దుమ్ము ధూళితో దుకాణాలు నిండి పోయి, వ్యాపా రులు సైతం అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఇటీవల మహిళాశక్తి క్యాంటిన్ ప్రారంభించేందుకు వచ్చిన కలెక్టర్‌కు సైతం గుంతలు పూడ్చి వేయాలని అక్కడి వ్యాపారులు విన్నవించారు.

నరకం అనుభవిస్తున్నాం..



హెడ్ పోస్టాఫీసు జంక్షన్ లో ఏర్పడిన గుంతలతో వచ్చి,పోయే వాహనాల తో దుమ్ము లేస్తోంది. దీనికి తోడు డ్రైయినే జీలు నిండిపోవడంతో దుర్వాసన భరించలేక పోతున్నాం. గుంతలను పూడ్చి వేసి, శానిటే షన్ నిర్వహణను మెరుగుపర్చాలని అధికారులను వేడుకున్నా పట్టించుకోవడం లేదు. గుంతలతో నరకం అనుభవిస్తున్నాం.

– శ్రీపతి, ఎలక్ట్రానిక్ షాపు యజమాని

అభివృద్ధికి మరిన్ని నిధులు అడుగుదాం

- 16న భారీ జనసమీకరణతో స్వాగతం పలకాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

లింగాలఘణపురం/రఘునాథపల్లి : నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు అడుగుదామని, ఇప్ప టికే అడుగగానే రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వని విధంగా రూ.800 కోట్ల అభివృద్ధి నిధులు ఇచ్చారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఈ నెల 16న స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లిలో జరిగే అభివృద్ధి పనుల శంకుస్థాపన సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో భారీ జనసమీకర ణతో తరలి వచ్చి స్వాగతం పలకాలని కార్యకర్త లకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నెల్లుట్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో, రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధ వారం పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అధ్య క్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సీఎం సభకు జన సమీకరణపై ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకు మార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, బీజేపీలు పనిగట్టుకొని విమర్శలు చేస్తు న్నాయని, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ముగ్గురు అధికారం కోల్పోయామనే పిచ్చిలో మాట్లాడుతు న్నారని విమర్శించారు. సమావేశంలో మాజీ జెడ్పీ టీసీ గుడి వంశీధర్‌రెడ్డి, నాయకులు పోరెడ్డి మల్లా రెడ్డి, దిలీప్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్ మూర్తి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీలతారెడ్డి, మోహన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారదోజు రాంబాబు, రఘునాథపల్లి మం డల నాయకులు లింగాల జగదీశ్‌చందర్‌రెడ్డి, బొల్లం అజయ్‌మణికంఠ, మేకల వరలక్ష్మి, లిం గాజీ, క్రాంతి, నరేందర్, శ్రావణ్, యువరాజ్ తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్వకేట్ రాగ ల్ల శ్రీహరి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చట్టాల అమలులో ప్రభుత్వాలు విఫలం

- 'ఐద్వా' జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ షబానా



జెండా ఆవిష్కరిస్తున్న ఎండీ షబానా తదితరులు

జఫర్‌గఢ్ /బచ్చన్నపేట : మహిళా చట్టాలను అమ లు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవు తున్నాయని 'ఐద్వా' జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ షబానా, బచ్చన్నపేట ఐద్వా మండల కార్యదర్శి మానెపల్లి నిర్మల పేర్కొన్నారు. మండలంలోని తమ్మడపల్లి(జి) గ్రామంలో, బచ్చన్నపేట మండ లంలోని గోపాల్‌నగర్ మల్లు స్వరాజ్యం కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షబానా జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో సంఘం అగ్ర భాగాన నిలబడిందన్నారు. మహిళలపై పెరిగిపో తున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు నిర్ల క్ష్యం వహిస్తున్నాయన్నారు. ఇప్పటికై నా మహిళ చట్టాల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహ రించాలని ఆమె డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాపర్తి రజిత, రాపర్తి నీలమ్మ, రాజమ్మ, నాటిలక్ష్మి, నాగలక్ష్మి, లక్ష్మి, ఏలేంద్ర, పిచ్చమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ రాయితీని వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో ఇందిర

కొడకండ్ల : ఎల్‌ఆర్‌ఎస్ రాయితీని దరఖాస్తుదారు లు వినియోగించుకోవాలని ఎంపీడీఓ ఇందిర కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాల యంలో ఎల్‌ఆర్‌ఎస్, ఉపాధిహామీ పథకంపై నిర్వ హించిన సమీక్షలో ఆమె మాట్లాడారు.ఆన్‌లైన్‌లో 25 శాతం రాయితీతో ఈనెల 31 వరకు చెల్లించు కునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేప ట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహేందర్, ఏపీఓ కుమారస్వామి, టీఏలు భాస్కర్, యాకయ్య, సుధీర్, పంచాయతీ కార్యద ర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుదాం



నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గంగిశెట్టి ప్రమోద్‌కుమార్

- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్

బచ్చన్నపేట: ఆర్యవైశ్యులు సంఘటితమై ముం దుకు నడవాలని అప్పుడే అన్ని సమస్యలు పరిష్కా రమవుతాయని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్య క్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ అన్నారు. బుధ వారం మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరాలయ సన్నిధిలోని వాసవి నిత్యాన్న సత్రంలో జిల్లా బుచ్చయ్య అధ్యక్షతన ఆర్యవైశ్య మహాసభ మం డల నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రమోద్ ముందు గా ఆర్యవైశ్య మహాసభ మండల కార్యవర్గ సభ్యుల తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతన కమిటీ చురుగ్గా పని చేస్తూ.. ప్రగతికి బాటలు వేయాలన్నారు. కార్య క్రమంలో మహా సభ పట్టణ అధ్యక్షుడు జిల్లా రాజే శ్వర్, గౌరవ అధ్యక్షుడు పిన్న ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నర్సింహులు, కోశాధికారి బెజుగం భిక్షపతి, లయన్ రీజియన్ చైర్మన్ పడకండి రవీందర్, జోన్ చైర్మన్ మాశెట్టి వేణుగోపాల్, వాసవి ఉపాసకులు తెలంగాణ ధార్మిక సంస్థ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి, జనగామ, సిద్దిపేట జిల్లాలకు చెందిన ప్రముఖులు వంగపల్లి వెంకటేశం, దొంతుల చంద్రమౌళి, తడక లింగం, పోకల లింగయ్య, పజ్జూరి జయహరి, మహంకాళి హరిచంద్రగుప్త, కాశీపతి, పలువురు పాల్గొన్నారు.

కార్యవర్గమిదే..

ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా పులిగిల్ల కనకయ్య, కోశాధికారిగా కాపర్తి హరిప్రసాద్, ముఖ్య సల హాదారులు జిల్లా బుచ్చయ్య, గందె బాలకిషన్, జిల్లా శివకుమార్, పులిగిల్ల అంజయ్య, రామిని మదన్, శర్విరాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పిన్న సురేందర్, పులిగిల్ల పూర్ణచందర్, పుసనాల రమేశ్, బుస్సా ఉప్పలయ్య, రాజేశ్వర్, వీరమల్ల య్య, సహాయ కార్యదర్శి వెంకన్న, దొంతుల అజయ్, రాజు, కొత్త శ్రీనివాస్, గౌతు సంతోశ్, కం దుకూరి శ్రీనివాస్, వెంకటేశం, కాపర్తి జగదీశ్వర్, హరికిషన్ తదితరులు కార్యవర్గంలో ఉన్నారు.

కేసులతో ఉద్యమాలను అణచివేయలేరు

- సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



వరంగల్ కోర్టు వద్ద సీపీఎం నాయకులు

జనగామ రూరల్ : తప్పుడు కేసులు, నిర్బంధాల తో ఉద్యమాలను అణచి వేయలేరని అమరుల త్యాగాలతో ఉద్యమాలు మరింత ముందుకు సాగు తాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఏసీ రెడ్డి నరసింహారెడ్డి సంస్మరణ సభ సందర్భంగా నాటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాద గిరిరెడ్డి సీపీఎం ఎదుగుదల, పోరాటాలు ఉద్యమా లను అణిచివేయాలని కుట్రపూరితంగా 17 మం దిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టించార న్నారు. సరైన సాక్ష్యంలేనందున బుధవారం హను మకొండలోని ఉమ్మడి జిల్లా కోర్టు కేసును కొట్టివే సిందని తెలిపారు. సీనియర్ న్యాయవాది వేణు గోపాల్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్టేషన్‌ఘన్‌పూర్/కొడకండ్ల/ తరిగొప్పుల/ దేవరుప్పుల : మండలంలోని ప్రాథమిక, ప్రాథ మికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తానేదార్‌ప ల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో, కొడకం డ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో, దేవరుప్పుల : మండలంలోని అప్పిరె డ్డిపల్లె, ధర్మాపురం ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలే బోధించారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- బాలిక విద్యాధికారి గౌసియా బేగం



ప్రదర్శనను ప్రారంభిస్తున్న గౌసియా బేగం

జనగామ రూరల్ : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని బాలిక విద్యాధికారి గౌసియా బేగం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వడ్లకొండలోని గ్రీన్‌వుడ్ హైస్కూల్లో ఉపగ్రహాలు, క్షిపణి ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్‌లో ఇస్రో శాస్త్రవేత్తలుగా ఎదగాలని నూతన ఆవిష్కర ణను సమాజానికి ఉపయోగపడేలా తీసుకు రావాలని అన్నారు. డీఆర్‌డీఎల్ సభ్యుడు గౌస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష

జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్ /నర్మెట/ దేవరుప్పుల/రఘునాథపల్లి/లింగాలఘణపురం : ఎస్సీ వర్గీకరణ చట్టరూపం దాల్చే వరకు ఉద్యోగ ఫలితాలు, నియామకాలను నిలిపి వేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం ఆయా మండల కేంద్రాల్లో నిరసన దీక్ష చేపట్టారు. నర్మెట బీజేపీ మండల కార్యదర్శి ధరావత్ రాజునాయక్ ఈ దీక్షలను ప్రారంభించారు. ఎం ఎస్పీ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు గాదె శ్రీధర్, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు చాడ ఏలియా, దేవరుప్పుల ప్రజాగాయకుడు సురేష్ మహాజన, రఘునాథపల్లిలో ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, మండల అధ్యక్షుడు సురేం దర్, లింగాలఘణపురం మండల కేంద్రంలోఎమ్మా ర్పీఎస్ అధ్యక్షుడు సురేశ్ మద్దతు తెలిపారు.

కమనీయం తిరుమలనాథుడి కల్యాణం

- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రంలోని శ్రీతిరుమల నాథ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలనాథ స్వామి, పద్మావతి అమ్మవారి కల్యా ణ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహిం చారు. కాగా ఆలయ ప్రధాన పూజారి కలకోట రామానుజచార్యులు, కలకోట రంగాచార్యులు, అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కనులపండువగా జరిగిన శ్రీతిరుమలనాథస్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తి తన్మయత్వంతో పులకిం చారు. స్వామివారి పూజలకు అనుగుణంగా భజన లు, కీర్తనలు పాడుతూ పులకించారు. స్వామివారి కల్యాణ ఘట్టాన్ని తనివితీరా చూసి ప్రత్యేకంగా మొక్కులు చెల్లించి కానుకలు సమర్పించారు. అనం తరం భక్తులకు అన్నదానం చేపట్టారు. శ్రీతిరుమల నాథస్వామి కల్యాణం సందర్భంగా ఘన్‌పూర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజలో భక్తు లు యాద శ్రీనివాస్, కొలిపాక సతీష్, తెల్లాకుల రామక్రిష్ణ, గౌరిశెట్టి శ్రీనివాస్, గన్ను శ్రీనివాస్, గోలి శ్రీను, కౌడ లక్ష్మీనారాయణ, ప్రతాపగిరి కుమారస్వామి, మహంకాళి రవీందర్, కుంభం నరేందర్, సరాబు ఆంజనేయులు, సిమెంట్ వెంక న్న, కుంభం గణేష్, టి.కిరణ్ భక్తులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



వల్మిడిలో మాట్లాడుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

పాలకుర్తి : గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని సీఐ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండ లంలోని సిరిసన్నగూడెం, దర్దేపల్లి, వల్మిడి, మల్లం పల్లి, కుర్మగూడెం గ్రామాల్లో సైకిల్‌పై పర్యటిస్తూ ప్రజలను కలసి అవగాహన కల్పించారు. మల్లంప ల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మొబైల్ వాడ కూడదని సూచించారు.

అక్రమ అరెస్టులు హేయమైన చర్య

- మాజీ సర్పంచ్‌లకు మాజీ మంత్రి ఎర్రబెల్లి సంఘీభావం



పాలకుర్తి టౌన్: మాజీ సర్పంచ్‌లకు సంఘీభావం తెలుపుతున్న దయాకర్‌రావు

పాలకుర్తి టౌన్ : గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు అడిగితే మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం హేయమైన చర్య అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమ ర్శించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం చలో అసెంబ్లీ కార్యక్ర మానికి వెళ్లకుండా మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మాజీ మం త్రి దయాకర్‌రావు వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ అవరణంలో మీడియా సమావేశంలో దయాకర్‌రావు మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌లు బంగారం తాకట్టు పెట్టి అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశారని అన్నారు. కార్యక్రమం లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, బొబ్బల అశోక్‌రెడ్డి, పుస్కురి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్‌లు జర్పుల బాలునాయక్, ధరావత్ బాలు నాయక్, యాకూబ్, కల్వల భాస్కర్‌రెడ్డి, నకిర్త యాకయ్య, కళింగరావు, కారుపోతుల వేణు తదితరులు ఉన్నారు.

తరిగొప్పుల /బచ్చన్నపేట : పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు చలో అసెంబ్లీ పిలుపునిచ్చారు. ఈ నేప థ్యంలో తరిగొప్పుల మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. దామెర ప్రభుదాస్, భూక్య కమలరవి, సభావత్ కాశీరాజు, బెల్లపు రాజులతో పాటు బొం తగట్టునాగారం వీఆర్‌ఏ తాటి రాజును పోలీసుస్టే షన్‌కు తరలించారు.బచ్చన్నపేటమండల మాజీ సర్పంచ్‌లు గంగం సతీష్‌రెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, కోనేటి స్వామి, పర్వతం మధుప్రసాద్, ఆజాం, రాజు, రాజనర్సయ్య, శశిధర్‌రెడ్డి ఉన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మనోజ్‌రెడ్డి

చిల్పూరు : మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నియోజకవర్గం కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ వద్ద ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను కేసీఆర్‌కు తెలిపానన్నారు.

బియ్యం అందజేత

జఫర్‌గఢ్ : మండలంలోని లక్ష్మినాయక్ తండాకు చెందిన విద్యార్థి భూక్య ఈశ్వర్ తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరోతరగతి చదువు తున్నాడు. తన తండ్రి చిట్టిబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయురాలు దామెర శారోన్ 25 కేజీల బియ్యాన్ని బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు.

పాఠశాలకు చేయూత

బచ్చన్నపేట : మండలంలోని పడమటికేశ్వాపూర్ ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ఫిల్టర్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ బుధవారం మరమ్మతు చేయించారు. రూ.14 వేల సొంత ఖర్చుతో మరమ్మతు చేయించి అందిం చానని విద్యానాథ్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జనగామ రూరల్ : మండలంలోని పెద్దపహాడ్‌లో

సంక్షిప్త సమాచారం

సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ప్రారంభిం చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి , బాలరాజు గౌడ్, నామాల శ్రీనివాస్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జామియా మసీద్‌లో ఇఫ్తార్

జనగామ రూరల్ : మండలంలోని పెంబర్తి గ్రామం లో గల జామియా మసీద్‌లో కులమతాలకు అతీతంగా ఆవుల ప్రశాంత్ రెడ్డి ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మసీద్ అధ్యక్షులు రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

దేవరుప్పుల : కడవెండిలోని వానకొండయ్య లక్ష్మీన ర్సింహస్వామి జాతర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేతోపాటు కాం గ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హను మాండ్ల ఝాన్సీరెడ్డికి జాతరకు రావాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు.

ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్ : ఛాగల్లు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పొన్న రాజేష్ ఎన్నికయ్యారు. బుధ వారం యూత్ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాం గ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

పాలకుర్తి : మండలంలోని వావిలాలకు చెందిన నాయకులు కరుణాకర్, రామ్మోహన్ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి ఎర్రబె ల్లి దయాకర్‌రావు బుధవారం వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పసు నూరి నవీన్, కారుపోతుల వేణు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బాటిళ్ల పంపిణీ

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బుధవారం వాటర్ బాటిళ్లు, గ్లాసులు, ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సలహాదారుడు డాక్టర్ ఆకుల శిరీష్, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, క్లబ్ అధ్యక్ష, కార్యద ర్శులు మీనాక్షి రెడ్డి, భరత్‌రెడ్డి, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, పృథ్వీరాజ్, రామచంద్రం, నర్సిం హారెడ్డి, రజిత, నిర్మల, విజయలక్ష్మి, యాదగిరి, జ్యోతి పలువురు పాల్గొన్నారు.

నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

జనగామ రూరల్/ జఫర్‌గఢ్ : ఎండిన పంటకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తు గురువారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవం తం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కన కారెడ్డి , జఫర్‌గఢ్ మండల నాయకుడు వడ్లకొండ సుధాకర్ అన్నారు. ఎండిన ప్రతి ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

తాపీమేస్త్రీ ఆత్మహత్య



ఉప్పలయ్య (ఫైల్)

దేవరుప్పుల : మండల కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రీ బాకి ఉప్పలయ్య (42) ఇంట్లో ఉరేసుకొని బుధవారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడి నట్టు ఎస్సై సృజన్‌కు మార్ తెలిపారు. సమా చారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తర లించారు. అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు ఎస్సై పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

దీక్షను విజయవంతం చేయాలి

కొడకండ్ల/దేవరుప్పుల : జనగామ జిల్లాను బహుజన వీరుడు పాపన్న జిల్లాగా పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న జనగామలో నిర్వహించే దీక్షను విజయవంతం చేయాలని, దేవరుప్పులలో రాష్ట్ర కార్యదర్శి మొల్కపురం శ్రీకాంత్‌గౌడ్ , తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ సదానందంగౌడ్ కోరారు. బుధవారం కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాల నుంచి కులాలకు అతీతంగా తరలి వచ్చి దీక్షను విజయ వంతం చేయాలన్నారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తల పెట్టిన ఒక్క రోజు దీక్ష వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, శ్రీకాంత్, లింగస్వామి, కృష్ణమూర్తి, యాకన్న, మహేంద ర్, రామస్వామి, వినయ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.